బుధ వారం
15-03-2023
సంపుటి - 08,
సంచిక - 273
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో లీకేజీలు





- లీకేజ్ నిందితులకు 14 రోజుల రిమాండ్
- పేపర్ల లీకేజీలతో నిరుద్యోగుల ఆందోళన
- నిందితుడు ప్రవీణ్ వ్యవహారంపై నిగ్గు తేల్చాలి
- రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు..ఆందోళనలు
- అత్యవసరంగా సమావేశమూ చర్చించిన కమిషన్

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం)టీఎస్పీఎస్సీలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం సంచలనంగా మారింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, ప్రతిపక్ష పార్టీలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకపోతే ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో సంచలన విషయాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. నిందితుడు ప్రవీణ్ గ్రూప్-1 పరీక్ష రాశాడనే ప్రచారం సాగుతోంది. దీనిపై టీఎస్పీఎస్సీ అధికారులు సీరియస్ గా దృష్టి సారించారు. ప్రవీణ్ రాసిన ప్రిలిమినరీలో అతడికి 103 మార్కులు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రవీణ్ ఓఎంఆర్ షీట్ అంటూ సోషల్ మీడియాలో ఒక ఫొటో మాత్రం వైరల్ గా మారింది. కేసు విచారణలో భాగంగా ప్రస్తుతం నిందితుల కాంటాక్ట్ లిస్ట్ ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే నిందితుల ఫోన్లను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు.ఈ కేసులో ప్రవీణ్, రాజశేఖర్, రేణుక సహా 9 మంది అరెస్ట్ అయ్యారు. అయితే గ్రూప్ -1 పేపర్ లీక్ అయిన విషయంపై ఇంకా స్పష్టత లేదని నగర శాంతి భద్రతల అదనపు సీపీ విక్రమ్ సింగ్ అన్నారు. టీఎస్పీఎస్సీ కార్యాలయం వద్ద భద్రతను పర్యవేక్షించిన సీపీ.. ఇప్పటి వరకు గ్రూప్-1 పేపర్ లీక్ అయినట్లు తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. కేవలం తమకు ఉన్న సమాచారం ప్రకారం టీఎస్ పీఎస్ సీ అసిస్టెంట్ ఇంజనీరింగ్ పేపర్ లీక్ అయినట్లు వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తులో ఉందని.. పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ప్రవీణ్ తో పాటు 8 మందిని అరెస్ట్ చేశామని పబ్లిక్ 3వ పేజీలో...

## ఉభయ సభల్లో మళ్లీ గందరగోళం




- ఆదానీ వ్యవహారంపై జెపిసికి డిమాండ్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 14 (సమ సమాజం) వరుసగా రెండోరోజూ పార్లమెంటులో ఆదానీ వ్యవహారం గందరగోళానికి దారితీసింది. దీనిపై జెపిసి వేయాలని కోరుతూ బిఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. వాయిదా తీర్మానాలపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. లోక్‌సభలో ఇవాళ విపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. అదానీ అంశంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశాయి. ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నాయి. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు కూడా పార్లమెంట్‌లో నిరసన చేపట్టారు. అదానీ అంశంపై జేపీసీ విచారణ చేపట్టాలని 3వ పేజీలో...

## యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లు



- విద్యార్థి సంఘాల రాజ్‌భవన్ ముట్టడి
- భారీగా తరలి వచ్చి ఆందోళనకు దిగిన విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) వివిధ విద్యార్థి సంఘాల ముట్టడితో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లుకు గవర్నర్ తమిళిసై వెంటనే ఆమోదం తెలపాలంటూ మంగళవారం ఉదయం వివిధ విద్యార్థి సంఘాలు రాజ్‌భవన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. బీఆర్ఎస్వీ ఇతర విద్యార్థి సంఘాల 3వ పేజీలో...

## 20 నుంచి బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు

➤ సనత్‌నగర్ నియోజకవర్గం నేతలో మంత్రి తలసాని సమీక్ష

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం)ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈనెల 20 నుంచి బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



3వ పేజీలో...

## టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వెనుక పెద్ద కుట్ర

- సిఎం కెసిఆర్‌కు సంబంధం ఉందనే అనుమానం
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే
- బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వెనుక పెద్ద కుట్ర దాగా



3వ పేజీలో...

## పెద్దనోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్



- దేశానికి రూ. 5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది
- దేశ ప్రజలకు ప్రధాని మోదీక్షమాపణ చెప్పాలి
- రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) పెద్ద నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ అయిందని, దీని వల్ల దేశానికి రూ. 5 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి 3వ పేజీలో...

## మరోమారు గుత్తికోయల తిరుగుబాటు

సర్వేకు వచ్చిన అధికారుల అడ్డగింత


మహబూబాబాద్, మార్చి 14 (సమ సమాజం)



గుత్తికోయలు మరోమారు తిరగబడ్డారు. సర్వే కోసం వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. అటవీ ప్రాంతంలో భూముల సర్వే కోసం వచ్చిన అటవీ సిబ్బంది, అధికారులపై గుత్తికోయలు తిరగబడ్డారు. మా భూముల జోలికి వస్తే ఊరుకోం అంటూ వార్నింగ్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా ఓటాయి అటవీ ప్రాంతంలో.. మంగళవారం సర్వే కోసం కోసం వెళ్లారు సిబ్బంది. రాంపూర్ అటవీ ప్రాంతంలోని వాచ్ టవర్ దగ్గర ఫారెస్ట్ సిబ్బందిని గుత్తికోయలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వాగ్వాదం జరిగింది. మాటామాట పెరిగింది. మా భూముల్లోకి అడుగు పెట్టొద్దని వార్నింగ్ ఇచ్చారు గుత్తికోయలు. పరిశీలించటానికి మాత్రమే వచ్చామని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు సిబ్బంది. ఎంత చెప్పినా గుత్తికోయలు వినకపోగా.. ఫారెస్ట్ సిబ్బందిపై కొడవళ్లు.. గొడ్డళ్లతో దాడికి ప్రయత్నించారు. దీంతో ఫారెస్ట్ సిబ్బంది తమ వాహనాన్ని వాచ్ టవర్ దగ్గరే వదిలేసి.. కొత్తగూడ అటవీశాఖ కార్యాలయానికి చేరుకున్నారు. సున్నితమైన అంశం కావటంతో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించారు. కొన్నాళ్ల 3వ పేజీలో...

## సంక్షేమం..అభివృద్ధి లక్ష్యంగా పాలన

- ఏటా 11.43 శాతం జీఎస్‌డీపీ వృద్ధిరేటు
- తలసరి ఆదాయం రూ. 2.19 లక్షలకు పెరుగుదల
- 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల మేరకు పనులు
- నవరత్నాలతో మెరుగైన పాలనా విధానం
- అమ్మఒడి ద్వారా 80లక్షల పిల్లలకు ఆర్థిక సహాయం
- డిజిటల్ లర్నింగ్ కోసం విద్యార్థులకు 5.20 లక్షల ట్యాబ్‌లపంపిణీ
- మనబడి, నాడు-నేడు ద్వారా రూ.3669 కోట్లతో ఆధునీకీకరణ
- ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీల ఏర్పాటు
- జగనన్న చేదోడు ద్వారా రూ.10 వేలసాయం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీబ్ ప్రసంగం
- ప్రారంభమైన ఎపి అసెంబ్లీ సమావేశాలు





అమరావతి, మార్చి 14 (సమ సమాజం) ఏపీ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా పారదర్శక పాలన అందిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. ఈ సందర్భంగా నవరత్నాలతో ఏపీ ప్రజలకు నేరుగా నిధులు అందించా మన్నారు. నాలుగేళ్లుగా 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తు న్నారని చెప్పారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మంగళవారం ఉభయ సభలను ఉద్దేశించి తొలిసారిగా గవర్నర్ ప్రసంగించారు. పారదర్శకంగా పాలన సాగుతుందని..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు చేరుతున్నాయన్నారు. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించినట్టుగా గవర్నర్ వివరించారు. జీఎస్‌డీపీ లో దేశంలోనే ముందువరసలో ఉందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రతి ఏటా 11.43 శాతం జీఎస్‌డీపీ వృద్ధిరేటు సాధించిందని పేర్కొన్నారు. తలసరి ఆదాయం రూ. 2.19 లక్షలకు పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి నాలుగేళ్లుగా మెరుగు పడిందని గవర్నర్ చెప్పారు. మన బడి, నాడు-నేడు ద్వారా తొలి దశలో రూ.3669 కోట్లతో ఆధునీకీకరణ చేపట్టామన్నారు. అమ్మఒడి ద్వారా 80 లక్షల పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. 44.49 లక్షల మంది తల్లులకు రూ.19,617.60 కోట్ల ఆర్థిక సహయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. డిజిటల్ లెర్నింగ్ కోసం విద్యార్థులకు రూ. 690 కోట్ల విలువైన 5.20 లక్షల ట్యాబ్‌లను పంపిణీ చేశామని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. 2020--21 విద్యా సంవత్సరం నుండి పాఠ్యాంశాల సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వివరించారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల రీడిజైన్ చేసినట్టుగా గవర్నర్ పేర్కొన్నారు. జగనన్న గోరుముద్దతో 43.26 లక్షల మంది విద్యార్థులకు లబ్ది కలగనుందని వెల్లడించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిపారు. జగనన్న విద్యాదీవెన కింద ఫీజు రీ ఎంబర్స్ మెంట్ అమలు చేస్తున్నామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజనీరింగ్ 3వ పేజీలో...

# సంపాదకీయం

## సమగ్ర పంటల విధానంలో నిర్లక్ష్యం ?

దేశంలో వ్యవసాయం చుక్కాని లేని నావలా తయారవ్వగా వాణిజ్య పంటల సాగు జూదాన్ని తలపిస్తోంది.

ఏ పంట పండితే లాభం వస్తుందో తెలియక అన్నదాతలు ప్రయోగాలు చేస్తున్నారు. ఒకసారి మిర్చి, మరోసారి కంది, మరోసారి పత్తి, పసుపు ఇలా తమకు తోచి విధంగా పంటలు వేస్తే బోర్లా పడుతున్నారు. ఇప్పుడు పామాయిల్ తోటలు పెంచుతున్నారు. చివరకు నష్టాల పాలవుతున్నారు. ఉల్లి,టమాటా,మిర్చి, పత్తి, వరి ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని పంటలదీ అదే దారిగా ఉంది. దీనికితోడు పంటల కొనుగోళ్లు, బీమాల విషయంలో ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను అవలంబిం చడం లేదు. మహారాష్ట్రలో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎగుమతులు, దిగుమతుల విధానం కూడా పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వీటిని చర్చించ సమగ్ర పంటలు, పంటల విధానం, బీమ పథకాలను అమల్లోకి తీసుకుని రావాల్సి ఉంది. మరోవైపు పంటలు చేతికి వచ్చినప్పుడు ధరలు లేక పోవడం..పంటలు నష్టపోయినప్పుడు బీమా సొమ్ము అందక పోవడం షరామామూలుగా మారింది. ప్రధానంగా వాణిజ్యపంటల విషయంలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీనిని సవాల్‌గా తీసుకుని రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సరైన బీమా విధానం లేదు. ఉన్నా రైతులకు అవగాహన లేదు. దీనిని జాతీయ విధానంగా తీసుకుని రవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా పంటలు నష్టపోతున్న రైతులకు సరైన బీమా సౌకర్యం అందడం లేదు. గ్రామాల వారీగా కాకుండా పంట వారీగా బీమా సౌకర్యం రావాల్సి ఉంది. గత ఏడాది మిర్చికి కాస్త రేటు పడటంతో ఖరీఫ్‌లో రైతులు అటు మళ్లారు. రికార్డు స్థాయిలో లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కోత ఖర్చులూ రాక పంటను దున్నేసిన దృశ్యాలనేకం. ఎకరానికి రూ.లక్ష పెట్టుబడి అయింది. కౌలు రైతులకైతే లక్షన్నర. పెట్టుబడులు పూర్తిగా నష్టపోయిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వమైనా మిర్చి రైతులను ఆదుకుందా అంటే అదీ లేదు. అధ్యయన కమిటీల పేరుతో కాలక్షేపం చేసింది. పంట నష్టపోయిన రైతులకు స్వల్ప విస్తీర్ణానికి పదో పరకో ఇచ్చి చేతులు దులిపేసుకుంది. బీమా అంటోంది. ఎంత మందికి ఎంత మొత్తంలో ఎప్పటికి ఇన్సూరెన్స్ వస్తుందో పెద్ద పజిల్‌గా మారింది. ఒక వైపు అంతుబట్టని తెగుళ్లు, వైరస్‌లు ఇంకో వైపు నకిలీ, కల్తీ విత్తనాల కారణంగా అన్నదాతలు విపరీతంగా నష్టపోతున్నారు. వీటిని తట్టుకోలేని రైతులు ఉసురు తీసుకుంటున్నారు. పట్టెడన్నం పెట్టే రైతులు తమకు చిన్నబాధ వచ్చినా తట్టుకోలేని దైన్య స్థితిలో ఉన్నారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల పత్తి,మిర్చి పంటలతో పాటు,పసుసు రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. రెండు రకాలుగా వీరు నష్టపోయారు. కోలుకోలేని దెబ్బతిన్నారు. ప్రధానంగా మిర్చి రైతులు తెగుళ్ల కారణంగా లక్షలాది రూపాయాల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో సాగయ్యే రెండు ప్రధాన వాణిజ్య పంటలు మిరప, పత్తి రైతాంగం ఆసాంతం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ప్రభుత్వ పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. మిర్చికి ఇటీవల రికార్డు ధరలు పెరిగాయి. కానీ ధరలు పలికిన ఒక్కరోజు తరవాత మళ్లీ ఆ ధరలు పలకడం లేదు. ఎపిలో ఎప్పటి నష్టాలకు అప్పుడే పరిహారం అంటున్న సర్కారు మిర్చి, పత్తి విషయంలో నాన్చుడు దారి పట్టి రైతులను క్షోభకు గురి చేస్తోంది. నష్టాలకు ప్రభుత్వ పూచీ ఏమిటో ఇప్పటికైతే స్పష్టత లేదు. మిర్చి నష్టాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నెపం వేసుకొని తప్పించుకోగా, నకిలీ విత్తనాలమ్మి పత్తి నష్టాలకు కారణమైన సీడ్ కంపెనీపై రాష్ట్ర ప్రభుత్వం ఈగ వాలనీయట్లేదు. వివిధ కారణాలతో పంట నష్ట పోయిన రైతులకు తక్షణం పరిహారం అందించి ఆసరా కల్పించాల్సిన సర్కారే సాకులు చెప్పి పరిహాసం ఆడటం అమానవీయం. పరిహారంపై రైతులకు కనీసం భరోసా సైతం కల్పించకపోవడం అన్యాయం. ప్రభుత్వ తీరుపై ఆగ్రహించిన మిర్చి, పత్తి రైతులు రోడ్డెక్కుతున్నారు. పత్తి రైతుల గోడు చెప్పనలవి కాదు. నకిలీ, కల్తీ, నాసిరకం విత్తనాల వలన పంట నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వం ఇచ్చిన జీవో పైనా ఇలాగే కంపెనీలు కోర్టుకెళ్లాయి. ఇక్కడా ప్రభుత్వ స్పందన లేదు. దాంతో ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా ఉందనే భావన కలుగుతోంది. అనుమతుల్లేని బిటి-3 పత్తి విత్తనాలతో రైతులు నష్టపోతున్నా ప్రభుత్వానిది ఉపేక్షే. నకిలీ మిర్చి నారు, మిర్చి విత్తనాలతో రైతులు నష్టపోయారు. ఇంతా జరుగుతున్నా ఆర్‌బికెలు, గ్రామ సచివాలయాలు, ఇంటెలిజెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖలు ఏం చేస్తున్నాయో తెలీదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ప్రభుత్వం తీరు ఉంటోంది. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. నష్టపోయిన మిర్చి, పత్తి రైతులను సత్వరం ఆదుకోవాలి. వారికి జాతీయస్థాయిలో పంటల బీమాను తీసుకుని రావాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. అలాగే పంట విధానం రావాలి. ఏ మండలంలో ఏపంట వేయాలో ప్రభుత్వం నిర్దేశించాలి. వేసిన పంటను కొనుగోలు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో పంటలకు పరిహారం అందేలా బీమా పథకాన్ని రూపొందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించి వివిధ పంటలను అధ్యయనం చేసి సమగ్ పంట విధానం తీసుకుని రావాలి. రైతుకలు ఎక్కడా భారం పడని విధంగా దీనిని చేపట్టాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు.



వృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# సంక్షేమం..అభివృద్ధి లక్ష్యంగా పాలన

(మొదటి పేజి తరువాయి) కాలేజీ, విజయనగరంలో జేఎన్‌టీయూ-గురజాడ, ఒంగోలులో ఆంధ్రకేసరి,కడపలో వైఎస్‌ఆర్ అర్కిటెక్చర్ ఫైన ఆర్ట్స్ వర్శిటీ, కర్నూల్‌లో ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేసినట్టుగా పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 14 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అంతేకాదు నామినేటేడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. మహిళల భద్రత కోసం దిశ యాప్‌ను ప్రారంభించామన్నారు. అటు వైద్య శాఖ ద్వారా 1.4 కోట్ల మందికి హెల్త్ కార్డులు అందించామని గవర్నర్ తెలిపారు. రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2024 నాటికి అర్హులైన ప్రజలకు శాశ్వత గృహాలను అందిస్తున్నామని గవర్నర్ వివరించారు. మహిళల పేరుతో 30.65 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ఇల్లు కట్టుకునేందుకు 5 నుంచి 10 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. వీటితో పాటు..ఇండ్లకు విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన వైఎస్‌ఆర్ పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. 64.45 లక్షల మందికి రూ.66,823.79 కోట్ల పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని గవర్నర్ వెల్లడించారు. రూ.9900 కోట్లతో నాలుగేళ్లు గా ఏడాదికి రూ.15 వేల చొప్పున అమ్మఒడి పథకం కింద అందిస్తున్నామన్నారు. ప్రతీ చేనేత కుటుంబానికి ఏటా వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా రూ.24 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా రూపంలో మత్స్యకారులకు రూ.10 వేల చొప్పున సాయం అందిస్తున్నామన్నారు. అలాగే వారికిచ్చే డీజిల్ లో సబ్సిడీ కూడా ఇస్తున్నామన్నారు. మత్స్యకారులు చనిపోయే ఇచ్చే పరిహారం రూ.10 లక్షలకు పెంచామన్నారు. జగనన్న చేదోడు ద్వారా నాయీ బ్రహ్మణులు, టైలర్లకు ఏటా రూ.10 వేల చొప్పున సాయం చేస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు బీమా అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా ఆటో డ్రైవర్లకు, ఓనర్లకు ఏటా రూ.10 వేలు ఇస్తున్నామన్నారు. 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల కోసం సిఎం పాలన సాగుతోందన్నారు. సమీకృత అభివృద్ధి కోసం పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయాలతో ప్రజల దగ్గరకే పాలన అందిస్తున్నామని తెలిపారు. 45 నెలల్లో రూ.1.97 లక్షల కోట్ల నగదు ప్రజలకి చేరిందని తెలిపారు. లబ్దిదారుల గుర్తింపుకోసం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చినట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో ఎపి ముందడుగులో ఉందని గవర్నర్ అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.



2020-21లో జీఎస్‌డీపీ వృద్ధి రేటులో ఎపి నెంబర్ 1స్థానంలో ఉందని అన్నారు. మొత్తంగా 11.43 శాతం అభివృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. విద్యా ప్రమాణాలు పెంచేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాడు- నేడుతో స్కూళ్ల ఆధునీకరణ, మధ్యాహ్న భోజనం పథకం అమలులోకి తెచ్చామన్నారు. నాడు నేడులో 3669 కోట్లతో ఫేజ్ 1లో 15717 స్కూళ్ల ఆధునీకరణ చేశామని, ఫేజ్ 2లో రూ.8,345 కోట్లతో 22345 స్కూళ్ల ఆధునీకరణ జరిగిందన్నారు. 9,900 కోట్లతో 44 లక్ష మంది తల్లులకు అమ్మ ఒడి అందజేసినట్లు చెప్పారు. ఏటా రూ. 15 వేలు ఒక్కో లబ్దిదారుకి అమ్మ ఒడి ద్వారా లబ్ది పొందారని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సంగీత స్వరఝురి..మహాదేవన్

### సినిమా పాటలకు స్వరలయలు అద్దిన మేధావి



చెన్నై, మార్చి 14 (సమ సమాజం): సినీ సంగీత ప్రపంచంలో కె.వి.మహాదేవన్ పేరు తెలియని వారు ఉండరు. ఆయన ఎన్నో సినీగీతాలకు స్వరకల్పన చేసి ఆహా అనిపించుకున్నారు. ఆయన పూర్తి పేరు కృష్ణన్‌కోయిల్ వెంకటాచలం భాగవతార్ మహాదేవన్ సుప్రసిద్ధ తెలుగు చలన చిత్ర సంగీత దర్శకుడు. మహాదేవన్ తమిళ, తెలుగు మరియు మళయాళం మొదలైన బాషలలో సంగీత స్వరాలందించారు. మహాదేవన్ 1917లో మార్చి 14న తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో లక్ష్మి అమ్మాళ్, వెంకటాచలం అయ్యర్ (భాగవతార్) లకు జన్మించాడు. తమిళ అయ్యర్ కుటుంబానికి చెందిన మహాదేవన్ తండ్రి వెంకటాచలం భాగవతార్ గోటు వాద్యంలో నిష్ణాతుడు. వాళ్ల కుటుంబమంతా సంగీతమయమే. మహాదేవన్ తాతగారు తిరువాన్కూరు సంస్థానంలో సంగీత విద్వాంసునిగా పని చేసేవారు. నాలుగేళ్ల ప్రాయంలోనే చిన్నారి మహాదేవన్ నాదస్వర వాద్యానికి ఆకర్షితుడై నాదస్వర విద్వాన్ రాజరత్నం పిళ్ళై దగ్గర శిష్యరికం చేశాడు. అలాగే బూదంపాడి అరుణాచల కవిరాయర్ వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకొన్నారు. 'తిరుమంగై ఆళ్వార్' అనే తమిళ సినిమాలో జూనియర్ ఆర్టిస్ట్ గా నటించే అవకాశం లభించింది. చిత్రసీమ పరిశ్రమకి అంతులేని సేవలందించారు. 1952లో ఓ మలయాళీ కుర్రవాడు పరిచయం అయ్యాడు. చాలా కొద్ది కాలంలోనే మహాదేవన్ మనసు గెలుచుకున్నాడు. అతన్ని తన సహాయకునిగా పెట్టుకున్నారు. ఆ కుర్రవాడే పుహళేంది. ఈయన చివరి వరకు మహాదేవన్ తోనే పనిచేశారు. 1958 వ సంవత్సరంలో ప్రతిభా సంస్థ నిర్మించిన దొంగలున్నారు జాగ్రత్త అను సినిమాకు తొలిసారిగా తెలుగులో స్వరాలు అందించారు. అదే సంవత్సరంలో విడుదలైన ముందడుగు సినిమాతో మహాదేవన్ ప్రతిభ బయటపడింది. మామ వారసులెవ్వరూ సినీ రంగంలోకి రాలేదు. తనలాగ తన పిల్లలు కష్టపడకూడదనుకున్నారాయన. మామకు 82 ఏళ్లు దాటాక 'సహస్ర చంద్రదర్శనం' వేడుక చేశారు. అధిక మాసాలతో కలిపి వెయ్యి పున్నమి చంద్రులను చూసిన వారికి ఈ వేడుక చేస్తారు. తన కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుక జరుపుకున్నారు.19వ శతాబ్దంలొ వచ్చిన సినిమాలన్నింటికి సంగీతమందించారు. 2001లొ మహాదేవన్ గారు కాలంచేసారు.

# మూడు నెలల్లో మార్కెట్ నిర్మాణాలు

- ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి
- మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి



కరీంనగర్, మార్చి 14 (సమ సమాజం) కరీంనగర్ పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్లు మరో మూడునెలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర బీసీ, సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని రాంనగర్ లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలసి పరిశీలించారు. వాటి పనుల పురోగతిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీకృత మార్కెట్ల ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులు తీరడంతో పాటు, ప్రజలకు అన్ని రకాల మార్కెట్లు ఒకే దగ్గర అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని వెల్లడించారు. నగరప్రజల కోసం రూ. 40 కోట్లతో సమీకృత మార్కెట్లు సకల హంగులతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ వాసులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వాతావరణంలో పూలు, పండ్లు, కూరగాయలు, మాంసం ఒకేచోట అందుబాటులో ఉంచే లక్ష్యంతో నగరం నలుమూలల వీటిని నిర్మిస్తోందని అన్నారు. ఒక్కో దానికి రూ. 10 కోట్లను ఖర్చు చేయనున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా రోడ్లమీద 3వేల మంది వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వారందరికీ సమీకృత మార్కెట్లలో అవకాశం కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సూచనల మేరకు సమీకృత మార్కెట్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు నేతి రవి వర్మ, నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### విద్యార్థుల్లో పెరిగిన ఆత్మస్థయిర్యం

యాదాద్రి భువనగిరి, మార్చి 14 (సమ సమాజం) పదో తరగతి విద్యార్థుల్లో మార్పు కోసం 'సక్సెస్ మంత్ర'ను ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఆత్మవిశ్వాసం ముఖ్యం అనేది గుర్తించిన ఫలితంగా సక్సెస్ మంత్ర ఊపిరిపోసుకున్నది. కరోనాతో మానసికంగా దెబ్బిన్నవిద్ఆయర్తులకు ధైర్యం కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి టెన్త్ జీవితంలో తొలిమెట్టులాంటిది. గ్రూపు డిస్కషన్‌కు ప్రాధాన్యం ఇస్తే అనుమానాలు నివృత్తి అవుతాయి. సక్సెస్ మంత్ర క్లాసుల వల్ల విద్యార్థుల్లో మానసికంగా ఎంతో మార్పు వచ్చిందని జిల్లా విద్యాశాఖాధికారులు అన్నారు. జిల్లా అంతటా మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించడం జరిగిందని అన్నారు. పదో తరగతి విద్యార్థుల్లో మార్పు తీసుకొచ్చేందుకు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జిల్లా విద్యాశాఖ విద్యార్థులకు సక్సెస్ మంత్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పరీక్షలనగానే అభద్రతా భావానికి గురయ్యే వారిలో మార్పు తీసుకురావడం ద్వారా వారిలో చైతన్యం కలిగించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో విద్యార్థులకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టారు. పదో తరగతి విద్యార్థుల్లో పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించడం.. వారిలోని ఆత్మన్యూనతను పారదోలడం లక్ష్యాలుగా జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైని నిర్మాణాత్మక పాత్ర పోషించారు. పేరొందిన సైకాలజిస్టుల తో విద్యార్థులకు ఇంటరాక్షన్ ఏర్పాటు చేయడంతో జిల్లా విద్యాశాఖకు రాష్ట్రంలో గుర్తింపు వచ్చింది. మూడు నాలుగు మండలాల పదో తరగతి విద్యార్థులను కలిపి ఏర్పాటు చేసిన 'సక్సెస్ మంత్ర' కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. పరీక్షలు సమీపిస్తుంటే విద్యార్థులకు తెలియని భయం మొదల వుతుంది. ఈ నేపథ్యంలోవందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించి. విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేసింది. సిలబస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులు పునశ్చరణ తరగతులు చేపట్టారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని ఇటీవల కలెక్టర్ సూచనలతో జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక తరగతులు తీసుకునే విషయంలో వ్యూహాత్మకంగా ముందుకు సాగారు

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

జనగామ, మార్చి 14 (సమ సమాజం): పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. రెగ్యులర్ విద్యార్థుల కోసం, సప్లిమెంటరీ విద్యార్థులకు సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్,స్కాడ్, డిపార్ట్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేశారు.పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో తాగునీరు, ప్రత్యేక వైద్య సదుపాయం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి ప్రత్యేకంగా ప్రతీ కేంద్రానికి సిట్టింగ్ స్క్వాడ్‌గా నియమిస్తున్నారు. పరీక్షలను పరిశీలించేందుకు రాష్ట్రస్థాయి నుంచి జిల్లా పరిశీలకులుగా ఒకరు ఉంటారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాన్ని దక్కించుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతుల నిర్వహణ, బోధనా విధానంలో మార్పులు తేవడంతో ఈసారి మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు.

# ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలి

### బిఆర్ఎస్ నేతలకు మంత్రి ఇంద్రకరణ్ సూచన

నిర్మల్, మార్చి 14 (సమ సమాజం): బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని రాష్ట్ర అటవి, న్యాయ శాఖ మంత్రి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలపై నిర్మల్‌లో బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్‌గౌడ్ మంత్రితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. తెలంగాణ పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న వివక్ష, కక్ష సాధింపులను ప్రజలకు వివరించాలని సూచించారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలపై పెంపు తదితర అంశాలపై బీఆర్ఎస్ పార్టీ ఇచ్చే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు నెలల పాటు బీఆర్ఎస్ (ఃఖా) చేపట్టే కార్యక్రమాల రూపకల్పన, వాటి అమలుపై విస్తృతంగా చర్చించారు. భారత రాష్ట్ర సమితి పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ శ్రేణులు అందర్నీ ఏకం చేసేలా ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించి కార్యచరణను రూపొందించాలని సూచించారు. సమావేశాల నిర్వహణను పార్టీ జిల్లా అధ్యక్షులు సమన్వయం చేసుకోవాలని, ప్రతి పది గ్రామాలను యూనిట్ గా, పట్టణాల్లోని డివిజన్లుగా తీసుకుని ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విఠల్ రెడ్డి, ఎమ్మెల్యే రేఖా నాయక్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి వేములకు కెసిఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి సిఎం కెసిఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుని ప్రగతి భవన్‌లో మంత్రి వేముల మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పుష్పగుచ్ఛం అందించిన ఆశిస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విజయరామా రావు భౌతిక కాయం వద్ద మంత్రి నివాళి



హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) మాజీ మంత్రి విజయ రామారావు పార్థివ దేహానికి హోం మంత్రి మహమ్మూద్ అలీ నివాళి అర్పించారు. మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్, విజయరామారావు భౌతిక కాయానికి బంజారా హిల్స్‌లో మంగళవారం నాడు రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ నివాళులర్పించారు. బంజారాహిల్స్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్ళి, పార్థివ దేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## భద్రాద్రి పట్టాభిషేక పోస్టర్ అవిష్కరించిన మంత్రి



నిర్మల్, మార్చి 14 (సమ సమాజం) భద్రాద్రి శ్రీ రామనవమి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవ గోడ పత్రికను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు. 22 ఉగాదినుంచి ఏప్రిల్ 5 వరకు జరగనున్న భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 30న సీతారాముల కళ్యాణం, మార్చి 31న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం జరగనున్నట్లు ఆలయ అధికారులు మంత్రికి వివరించారు. 12 సంవత్సరాలకోసారి జరిగే పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుకలు ఈసారి ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఆలయ ఈవో రమాదేవి, ప్రధాన అర్చకులు సీతారామానుజా చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ డబ్బులతోనే పంజాబ్‌లో ఖర్చు పెట్టారు

### కేజ్రీవాల్ పాత్ర కూడా ఉంది: అద్దంకి దయాకర్

హైదరాబాద్, మార్చి 14 (సమ సమాజం) ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో వచ్చిన డబ్బుతోనే పంజాబ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీశారని తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీఎం కేజ్రీవాల్ పాత్ర కూడా ఉంది. లిక్కర్ స్కామ్‌లో కవిత నేను పెద్ద సముద్రంలో చిన్న చేపను అన్నారు. అది నిజమే. చిన్న చేపే పెద్ద గేమ్ ఆడింది. లిక్కర్ కుంభకోణంలో బీఆర్ఎస్, ఆప్, వైసీపీ కలిసి అవినీతికి పాల్పడ్డాయి. ఎక్సైజ్ మంత్రి సిసోడియా నే కాదు ఇంకా పెద్దల పాత్ర ఉంది. ఈ కేసులో పాలసీని ఆమోదం తెలిపిన లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఎందుకు ఇందులో పాత్రదారును చేయలేదు. అలాగే ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను ఎందుకు బాధ్యులను చేయలేదు. అసలు దోషులను పక్కన పెట్టి కొంతమంది దోషలను మాత్రమే అరెస్టులు చేసి విచారణ చేస్తున్నారు. గోవా, పంజాబ్‌లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ లిక్కర్ డబ్బును పంచిపెట్టింది. ఆప్ అక్కడ పోటీ చేయడం వల్ల కాంగ్రెస్ నష్టపోయింది. లిక్కర్ స్కామ్, లిక్కర్గ ÷ల్స్ అన్ని బీజేపీ కనుసన్నుల్లోనే నడుస్తున్నాయి. బీజేపీ ఆప్, బీఆర్ఎస్ , వైసీపీ కలిసి పని చేస్తున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ను దెబ్బ తీయడానికి ఇప్పుడు బీఆర్ఎస్, ఆప్ పని చేస్తున్నాయి. మద్యంతో దేశాన్ని నింపి కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి కుట్ర చేస్తున్నారు. అదానీ ఇష్యూ పక్కన పెట్టడానికే లిక్కర్ స్కామ్‌ను హైలెట్ చేస్తున్నారు.' అని చెప్పుకొచ్చారు.

# 20 నుంచి బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు



(మొదటి పేజీ తరువాయి) వెల్లడించారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులతో మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన మోండామార్కెట్, 23న రాంగోపాల్‌పేట్, 25న బేగంపేట్, 27న అమీర్‌పేట్, 29న సనత్‌నగర్, ఏప్రిల్ 2న బన్సీలాల్‌పేట్ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఆర్థికంగా ఎంతో వెనకబడిన దళితులు అభివృద్ధి చెందాలనే సదుద్ధేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు ను చేపట్టి అర్హులైన నిరుపేద దళితులకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి వంద మందికి అందించగా 2వ విడతలో నియోజక వర్గానికి 1100 మందికి ఆర్థిక సహాయం అందించనున్నట్టు వెల్లడించారు. ఆదేవిధంగా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి క్రింద రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్టు వివరించారు. దీనికి సంబంధించిన మార్గ దర్శకాలు రానున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్లు మహేశ్వరి, కొలన్ లక్ష్మిబాల్‌రెడ్డి, హేమలత, మాజీ కార్పొరేటర్లు, డివిజన్‌ల అధ్యక్షులు తదితరులు

పాల్గొన్నారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులతో మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 20వ తేదీన మోండామార్కెట్, 23న రాంగోపాల్‌పేట్, 25న బేగంపేట్, 27న అమీర్‌పేట్, 29న సనత్‌నగర్, ఏప్రిల్ 2న బన్సీలాల్‌పేట్ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఆర్థికంగా ఎంతో వెనకబడిన దళితులు అభివృద్ధి చెందాలనే సదుద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు ను చేపట్టి అర్హులైన నిరుపేద దళితులకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి వంద మందికి అందించగా 2వ విడతలో నియోజక వర్గానికి 1100 మందికి ఆర్థిక సహాయం అందించనున్నట్టు వెల్లడించారు. ఆదేవిధంగా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి క్రింద రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్టు వివరించారు. దీనికి సంబంధించిన మార్గ దర్శకాలు రానున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్లు మహేశ్వరి, కొలన్ లక్ష్మిబాల్‌రెడ్డి, హేమలతా, మాజీ కార్పొరేటర్లు, డివిజన్‌ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వెనుక పెద్ద కుట్ర



(మొదటి పేజీ తరువాయి) ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఈ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపింపాలని, గవర్నర్ జోక్యం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలన్నీ లీక్ అయ్యాయని ఆయన ఆరోపించారు. గతేడాది నిర్వహించిన గ్రూప్-1 పరీక్షా పత్రం సైతం లీక్ అయ్యిందని చెప్పారు. తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు ఆదేశించడంతోపాటు ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీఎస్పీఎస్సీ సెక్రటరీ పీఏ ప్రవీణ్ ఈ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేయడంతో పాటు తానే స్వయంగా పరీక్ష రాశారని సంజయ్ తెలిపారు. అత్యధికంగా ప్రవీణ్ కు 103 మార్కులొ చ్చాయని, అందుకు సంబంధించిన ఓఎంఆర్ షీట్ ను బండి సంజయ్ ప్రస్తావించారు. ప్రవీణ్ కోసం పరీక్షా సమయాన్ని సైతం మార్చారని, అభ్యర్థులందరికీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పరీక్ష నిర్వహిస్తే... ప్రవీణ్ పరీక్ష రాసే కాలేజీకి మాత్రం మధ్యాహ్నం తరువాత నిర్వహించారని సంజయ్ తెలిపారు. దీనిపై ఓ పత్రికలో వార్త వచ్చేంతవరకు టీఎస్పీఎస్సీ స్పందించలేదని చెప్పారు. రాబోయే రెండు నెలల్లో జరగబోయే పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలకు సంబంధించిన సమాచారం కూడా కేసీఆర్ టీం వద్ద ఉందనే సమాచారం తమవద్ద ఉందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఛైర్మన్ కు తెలియకుండా పేపర్ లీక్ కావడం అసాధ్యం అన్నారు. నిబంధనల ప్రకారం.... టీఎస్పీఎస్సీలో కాన్ఫిడెన్షియల్ డిపార్ట్ మెంట్ ఛైర్మన్ పరిధిలో మాత్రమే ఉంటుందని, ఛైర్మన్ కు తెలియకుండా పేపర్ లీక్ కావడం అసాధ్యమని సంజయ్ అన్నారు. క్వశ్చన్ పేపర్ ఏ ఒక్క ఉద్యోగి కంప్యూటర్లో ఉండటానికి వీల్లేదు. అట్లాంటిది ఒక సెక్షన్ ఆఫీసర్ కంప్యూటర్లో ప్రశ్నాపత్రాలు ఎట్లా ప్రత్యక్షమవుతాయని అన్నారు. వాటిని ప్రవీణ్, రాజశేఖర్ ఎట్లా పెన్ డ్రైవ్ లోకి తీసుకుంటారు? టీఎస్పీఎస్సీ ఛైర్మన్, కార్యదర్శి ప్రమేయం లేకుండా ఇది అసాధ్యం? అని సంజయ్ ప్రశ్ని?ంచారు. తెలంగాణలోని లక్షలాది నిరుద్యోగుల జీవితాల తో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని కేసీఆర్ ప్రభుత్వం తేలికగా కొట్టిపడేసేందుకు యత్నిస్తోందని సంజయ్ ఆరోపించారు. ఉద్యోగాలను భర్తీ చేయడం కేసీఆర్ కు ఏ మాత్రం ఇష్టం లేదని తెలుస్తోందన్నారు. వాస్తవానికి తెలంగాణలో ఉద్యోగాలను భర్తీ చేయడం సీఎం కేసీఆర్ కు ఏ మాత్రం ఇష్టం లేదన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా పూర్తిగా దివాళా తీయించిన కేసీఆర్ కొత్త ఉద్యోగాలను భర్తీ చేయలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీలో ఇచ్చిన హామీని అమలు చేయడం అసాధ్యమని తెలిసి... నోటిఫికేషన్లు, ప్రశ్నాపత్రాల లీకేజీ పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతున్నారు. అందులో భాగంగానే గ్రూప్-1సహా ఇతర పరీక్షా పత్రాలన్నీ లీకేజీ చేస్తున్నట్లు అర్థమవుతోందన్నారు.

# యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లు

(మొదటి పేజీ తరువాయి) నేతలు రాజ్‌భవన్ ముందు బైఠాయించి నిరసనకు దిగారు. గవర్నర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విద్యార్థి సంఘాల నేతలను అడ్డుకున్నారు. వారిని అరెస్ట్ చేసిన వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ... యూనివర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లును గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం వల్ల సుమారు 3 వేల ప్రొఫెసర్ పోస్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బీజేపీ నేతలు బండి సంజయ్ , కిషన్ రెడ్డి చెప్పినట్లు గవర్నర్ తమిళిసై వింటున్నారని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దాదాపు ఎనిమిది కీలక బిల్లులను గవర్నర్ తమిళిసై తన వద్దే పెట్టుకున్న విషయం తెలిసిందే. గతేడాది తెలంగాణ శాసనసభ, మండలిలో ఆమోదం పొందిన ఎనిమిది బిల్లులను ప్రభుత్వం గవర్నర్ వద్దకు పంపించింది. అయితే ఇప్పటి వరకు ఆ ఎనిమిది కీలక బిల్లులు గవర్నర్ ఆమోదం పొందలేదు. ఐదు నెలలు గడిచినప్పటికీ గవర్నర్ ఆ బిల్లులకు ఆమోదం తెలుపకుండా తనవద్దే ఉంచుకున్నారు. ఇదిలావుంటే 8 బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో దాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ ధాఖలు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈనెల 2న సుప్రీంలో పిటిషన్ వేశారు. రాజ్‌భవన్ తీరుపై మండిపడ్డారు. సుప్రీంలో పిటిషన్‌పై గవర్నర్ తమిళిసై తనదైన శైలిలో స్పందించారు. శాంతికుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక... రాజ్‌భవన్‌కు వచ్చేందుకు సమయం దొరకలేదా అని ప్రశ్నించారు. ఢిల్లీ కన్నా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ దగ్గరే అని సీఎస్‌కు మరోసారి గుర్తుచేస్తున్నా అంటూ గవర్నర్ ట్వీట్ చేశారు. అయితే ఇటీవల బడ్జెట్ సమావేశాల సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలతో వివాదం సమసిపోయిందని అంతా భావించారు. ఇంతలోనే పెండింగ్ బిల్లుల అంశం మళ్లీ తెరపైకి రావడంతో గవర్నర్.. రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వైరం ఎప్పుడు సమసిపోతుందో వేచి చూడాలి.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో లీకేజీలు



(మొదటి పేజీ తరువాయి) నిందితుడు ప్రవీణ్ గ్రూప్- 1 పరీక్ష రాశాడనే ప్రచారం సాగుతోంది. దీనిపై టీఎస్ పీఎస్ సీ అధికారులు సీరియస్‌గా దృష్టి సారించారు. ప్రవీణ్ రాసిన ప్రిలిమినరీలో అతడికి 103 మార్కులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రిలిమ్స్ పేపర్‌ను ప్రవీణ్ లీక్‌చేశాడా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. లీకేజీపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక భేటీ నిర్వహించింది. సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ నెల 5న జరిగిన పరీక్ష పేపర్ లీకేజీపై కమిషన్ చర్చిస్తోంది. ఏఈ పరీక్ష రద్దు చేసే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. గ్రూప్ వన్ పరీక్షపై వస్తున్న అనుమానాలను కమిషన్ పరిశీలిస్తోంది. ప్రవీణ్ ఎగ్జామ్ సమయంలో వ్యవహరించిన తీరు, అతడి పేపర్‌పై చర్చ కొనసాగు తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉద్యోగ అభ్యర్థుల ఆందోళనలు ఉధృతమైన నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు పరీక్షా పేపర్ లీకేజీల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. లీకేజీపై ప్రభుత్వం వివరణ కోరింది. కమిషన్ సమావేశం అనంతరం మీడియా ప్రకటన విడుదలకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీఎస్‌పీఎస్సీ సమావేశం తరువాత సీఎస్‌తో బోర్డ్‌ల సమావేశం జరుగనుంది. మరోవైపు ఈరోజు ఉదయం బీజేవైఎం నేతలు, యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళనలతో టీఎస్‌పీఎస్సీ కార్యాలయం దగ్గర తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. బీజేవైఎం కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు టీఎస్‌పీఎస్సీ కార్యాలయ ముట్టడికి యత్నించారు. ఎగ్జామ్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ బీజేపీ శ్రేణులు భారీ ఆందోళనకు దిగాయి. టీఎస్‌పీఎస్సీ బోర్డును ధ్వంసం చేసేందుకు బీజేవైఎం కార్యకర్తలు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో బీజేవైఎం కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే తోపులాట జరిగింది. సిట్టింగ్ జడ్జితో విచారణకు బీజేవైఎం డిమాండ్ చేసింది. మరోవైపు యూత్ కాంగ్రెస్ కూడా టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడికి యత్నించింది. కార్యాలయం లోపలకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్ళేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. అటు ఉస్మానియా యూనివర్సిటీ లోనూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజపై ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. ఓయూ రెడ్డుపై విద్యార్థులు భైఠాయించి ఆందోళన చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నిరుద్యోగ విద్యార్థులతో చెలగాటం ఆడిన టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని ఓయూ విద్యార్థులు డిమాండ్ చేశారు. గ్రూప్ 1 ప్రీమిమ్స్ పేపర్ ప్రవీణ్ రాసినందున... ఆ పేపర్ కూడా లీక్ అయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీక్ చేసిన ప్రవీణ్ గ్రూప్-1 రాయగా 103 మార్కులు వచ్చినట్టు సమాచారం. ఈ క్రమంలో గ్రూప్ -1 పేపర్ కూడా లీక్ అయినట్టు నిరుద్యోగుల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఏఈ పేపర్ లీక్ చేసిన ప్రవీణ్‌పై మరిన్ని అభియోగాలు వచ్చిపడుతు న్నాయి. ఇంకెన్ని పేపర్లు లీక్ చేశాడో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కమిషన్‌తో పని చేస్తూనే ప్రవీణ్ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాశాడు. గతేడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ జరిగాయి. అయితే రాంగ్ బబ్లింగ్ కారణంగా డిస్క్వాలిఫై అయ్యాడని కమిషన్ వర్గాలు చెబుతున్నాయి. కాగా... ప్రిలిమినరీ కీ తో ఓఎమ్మార్ షీట్ చెక్ చేసినప్పుడు ప్రవీణ్‌కు 103 మార్కులు వచ్చాయని ప్రచారం జరిగింది. తాను రాసిన పరీక్ష పేపర్లు కూడా లీక్ చేసి ఉంటాడని అనుమానాలు వెల్లువెత్తున్నాయి. దీనిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. ప్రవీణ్ ఫోన్, ల్యాప్ టాప్ డాటా ఆధారంగానే లీకేజీలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు లీకేజీకి కారకుడైన ప్రవీణ్‌పై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వేటు వేసింది. ప్రవీణ్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే మరో ఉద్యోగి రాజశేఖర్‌ను కూడా ఉద్యోగం నుంచి తొలగించినట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. పేపర్ లీకేజీలో ఈ ఇద్దరు ఉద్యోగులు కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీ వ్యవహారం దమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో టీఎస్పీ ఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్, ఓయూ జేఏసీ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై ఓయూ బహుజన విద్యార్థి సంఘాల నాయకులు ఓయూలో రాస్తారోకో నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పేపర్ లీకేజీ ప్రధాన సూత్రధారణ ప్రవీణ్ ను అరెస్టు చేసి అతన్ని విచారించాలని డిమాండ్ చేశారు, ప్రవీణ్ విచారిస్తే ఆయన వెనుక ఉన్న బీఆర్ఎస్ నేతలు బయటకు వస్తారని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. పేపర్ లీకేజీపై చైర్మన్ జనార్ధన్ రెడ్డి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తాజాగా ఈ వ్యవహారంపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. లీకుల వ్యవహారం ఎన్నో మలుపులు తీరుగుతున్నది. గ్రూప్1 ప్రిలిమ్స్ కూడా లీకై ఉండొచ్చన్న వదంతులు వస్తున్నాయి.. అయినా రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా మౌనంగా ఉందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల కోసం పోరాడుతున్న బిఎస్పీ కార్యకర్తలను మాత్రం పోలీసులు అరెస్టు చేస్తున్నారు. కేసీఆర్ ఎక్కడ' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# మరోమారు గుత్తికోయల తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి) క్రితం అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనివాసరావును గుత్తికోయలు చంపిన విషయం తెలిసిందే.. ఆ సంఘటన తర్వాత ఆచితూచి వ్యవహరిస్తున్నారు సిబ్బంది. మహబూబాబాద్ జిల్లాలోని ఓటాయి అటవీ ప్రాంతం లోనూ ఇదే విధంగా గుత్తికోయలు తిరగబడటంతో.. అక్కడే తమ వాహనాన్ని వదిలేసి.. అటవీ అధికారులు, సిబ్బంది పారిపోయి వచ్చారు. మా జోలికి రావొద్దని.. మా భూముల్లోకి రావొద్దంటూ వార్నింగ్ ఇస్తున్నారు ఆ ప్రాంతంలో నివాసం ఉండే గుత్తికోయలు.. దీన్ని ప్రభుత్వం ఎలా డీల్ చేస్తుందో చూడాలి...



# ఉభయ సభల్లో మళ్లీ గందరగోళం



(మొదటి పేజీ తరువాయి)రెండు పార్టీలు డిమాండ్ చేశాయి. భారత రాష్ట్ర సమితితో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ పాలనలో న్యాయశాస్త్ర నియమాలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యం కూనీ అవుతుందని ఆయన మండిపడ్డారు. అదానీ అంశంపై ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయసభలు మధ్యాహ్నానికి వాయిదా పడిన అనంతరం ఖర్గే పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని నియంతృత్వ ధోరణితో నడిపిస్తోందని, పైగా ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటారని ఖర్గే ఎద్దేవా చేశారు. అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) కోసం తాము డిమాండ్ చేస్తున్నామని, అయితే తాము ఆ అంశాన్ని లేవనెత్తినప్పుడల్లా మైకులు కట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతో సభలో గందరగోళం నెలకొందంటూ సభను వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో అధికారాన్ని అడ్డంపెట్టుకొని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. పార్లమెంట్ ఆవరణలో బీఆర్ఎస్ ఎంపీలు ఆందోళన నిర్వహించారు. ఇడీ, సీబీఐ మరియు ఐటీలను కేంద్రం దుర్వినియోగం చేస్తూ.. విపక్షాల మీద కక్ష సాధింపు రాజకీయాలను చేస్తోందని, రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడదోస్తూ.. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తుందని బీఆర్ఎస్ ఎంపీలు, విపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ఆందోళనకు దిగారు. ఈ అంశంపై తక్షణం చర్చ నిర్వహించాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. ఉభయ సభలు వాయిదాపడటంతో.. పార్లమెంట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరిన బీఆర్ఎస్ ఎంపీలు అక్కడే ధర్నా నిర్వహించారు.

# పెద్దనోట్ల రద్దు అట్టర్ ప్లాప్



(మొదటి పేజీ తరువాయి) హరీశ్‌రావుపేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దు, దాని పర్యావసనాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, దేశ ప్రజలకు ప్రధాని మోదీక్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. దేశంలో నల్లధనం అవినీతి పెరిగినట్లు తెలుస్తుందని హరీశ్‌రావు తెలిపారు. బీజేపీ పాలనలో మాదకద్రవ్యాల రవాణా టెర్రరిజం పెరిగిపోయింది. కేంద్రం చెప్పిన డీమానిటైజేషన్ లక్ష్యాలు ఒక్కటి కూడా నెరవేరలేదు. బీఆర్ఎస్ ఎల్పీ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పెద్దనోట్ల రద్దు విఫలమని కేంద్రమే ఒప్పుకుందని మంత్రి గుర్తు చేశారు. పెద్ద నోట్ల రద్దుపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడరు..? చలామణిలో ఉన్న నగదుపై కేంద్రం చెప్పేవి అన్ని అబద్దాలే అని పేర్కొన్నారు. దొంగనోట్ల సంఖ్య 54 శాతం పెరిగినట్లు ఆర్‌బీఐనే చెప్పిందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ప్రజలు వాడే నగదు తక్కువ. ప్రస్తుతం చలామణిలో ఉన్న నగదు రెట్టింపు అయింది. 2014కు ముందు దేశ జీడీపీలో 11 శాతం నగదు ఉండేది. ప్రస్తుత దేశ జీడీపీలో 13 శాతానికి పైగా నగదు చలామణిలో ఉంది. పెద్ద నోట్ల వాడకం పరిమితం కాలేదు.. రెట్టింపు అయిందని పేర్కొన్నారు. ప్రధాని చెప్పిన 5 ట్రిలియన్ ఎకానమీ ఒక జోక్. పెద్ద నోట్ల మార్పు కోసం క్యూలైన్‌లో నిలబడి 108 మంది చనిపోయారు. పెద్ద నోట్ల రద్దు వల్ల 62 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. బీజేపీ తొమ్మిదేండ్ల పాలనలో వంద లక్షల కోట్లు అప్పు చేసింది. దేశంలో అవినీతి, ఆకలి పెరిగిపోతోంది. బీజేపీ అధికారంలోకి వచ్చాక ధరలు మూడింతలు పెరిగాయని మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# నా మెయిన్ టార్గెట్ ఏషియన్ గేమ్స్

## ఈ మెగా టోర్నీతో కెరీర్‌కు వీడ్కోలు : మేరీకోమ్




న్యూఢిల్లీ,మార్చి14(సమ సమాజం): ఆరుసార్లు వరల్డ్ చాంపియన్, ఇండియా లెజెండరీ బాక్సర్ మేరీ కోమ్ ఈ ఏడాది జరిగే ఏషియన్ గేమ్స్‌తో తన చివరి పంచ్ ఇవ్వాలని చూస్తోంది. ఈ మెగా టోర్నీతో కెరీర్‌కు వీడ్కోలు పలకాలని ఆశిస్తున్నట్టు 40 ఏండ్ల మేరీ తెలిపింది. బాక్సింగ్‌లో ఏ టోర్నీలో ఆడాలన్నా 40 ఏండ్లు దాటకూడదు. గతేడాది కామన్వెల్త్ గేమ్స్ ట్రయల్స్‌లో అయిన గాయం నుంచి కోలుకుంటున్న మేరీ ఈ నవంబర్‌లో 41వ పడిలోకి అడుగు పెట్టనుంది. ఈ నేపథ్యంలో చైనాలోని హంగ్జౌలో సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వ వరకు జరిగే ఏషియన్ గేమ్స్ ఆమెకు చివరి టోర్నీ కానుంది. 'నాకైతే అస్సలు రిటైర్ అవ్వాలని లేదు. ఇంకో ఐదేండ్లు ఆడాలని ఉంది. కానీ, 40 ఏండ్లు దాటితే మేం పోటీ పడలేం. కాబట్టి ఇప్పుడు నా మెయిన్ టార్గెట్ ఏషియన్ గేమ్స్ మాత్రమే. తొందర్లోనే కోలుకొని, ట్రెయినింగ్ స్టార్ట్ చేస్తా. ఈ ఏడాది రిటైర్ అయ్యేలోపు ఓసారి బరిలోకి దిగాలన్నది నా డ్రీమ్' అని మేరీ చెప్పుకొచ్చింది.

# నాటునాటు పాటకు స్టెప్పులేసిన గవాస్కర్

## ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి క్రికెటర్ల విషెస్



ముంబై,మార్చి14(సమ సమాజం): ఆర్ఆర్ఆర్ చిత్రంలోని 'నాటు నాటు' సాంగ్ కు ఆస్కార్ అవార్డు దక్కింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో నాటు నాటు పాట ఆస్కార్ అవార్డును సొంతం చేసుకుంది. మ్యూజిక్ డైరెక్టర్ ఎమ్ ఎమ్ కీరవాణితో పాటు రచయిత చంద్రబోస్ ఆస్కార్ అవార్డ్‌ను స్వీకరించారు. నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు దక్కడంపై తెలుగు ప్రజానీకంతో పాటు..యావత్ దేశం గర్వంతో ఉప్పొంగి పోతుంది. సోషల్ మీడియా వేదికగా నాటు నాటు పాట హోరెత్తుతోంది. సామాన్యాల నుంచి సెలబ్రిటీల వరకు నాటు నాటు పాటకు ఆస్కార్ రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సైతం ఆర్ఆర్ఆర్కు ఆస్కార్ రావడంపై హర్షం వ్యక్తం చేశాడు. అంతేకాదు నాటు నాటు పాటకు స్టెప్పులేశాడు. ప్రస్తుతం సునీల్ గవాస్కర్ స్టెప్పులకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్ టెస్ట్ ఐదో రోజు పొద్దున స్టార్ స్పోర్ట్స్ తెలుగు కామెంటేటర్స్'నాటు నాటు' పాటకు ఆస్కార్ రావడంపై మాట్లాడారు. ఈ సమయంలో వచ్చిన గవాస్కర్..ఈ మూవీకి ఆస్కార్ రావడం సంతోషంగా ఉందని చెప్పాడు. చిత్ర బృందంతో పాటు కీరవాణి, చంద్రబోస్ కు శుభాకాంక్షలు తెలియజేశాడు. అనంతరం తెలుగు కామెంటేటర్స్‌తో కలిసి నాటు నాటు పాటకు డ్యాన్స్ చేశాడు. సునీల్ గవాస్కర్‌తో పాటు సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్, వీవీఎస్ లక్ష్మణ్, దినేశ్ కార్తీక్ లు ఆర్ఆర్ఆర్ చిత్ర టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దీ÷-తో పాటు డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ ది ఎలిఫెంట్ విస్పర్స్ కు ఆస్కార్ అవార్డు దక్కడంపై భారత మాజీ క్రికెటర్లు హర్షం వ్యక్తం చేశారు. దేశానికి రెండు ఆస్కార్ అవార్డులు దక్కడం ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు.

# మూడు వన్డేల సిరీస్‌కు స్టీవ్ స్మిత్ నాయకత్వం

## జట్టును ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా




న్యూఢిల్లీ,మార్చి14(సమ సమాజం): భారత్‌తో త్వరలో ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌కు స్టీవ్ స్మిత్ నాయకత్వం వహించనున్నారు. పాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో స్టీవ్ స్మిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు వన్డేల కోసం ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. బ్రెస్ట్ కేన్సర్‌తో బాధపడుతున్న కమిన్స్ తల్లి మరియా కమిన్స్ ఆరోగ్యం విషమించడంతో రెండో టెస్టు ముగిసిన తర్వాత కమిన్స్ స్వదేశానికి వెళ్లాడు. ఆ తర్వాత రావాలనుకున్నప్పటికీ తల్లి కోలుకోకపోవడంతో అక్కడే ఉండిపోయాడు. భారత్‌తో నాలుగు టెస్టు సమయంలో మరియా కమిన్స్ మృతి చెందారు. దీంతో పాట్ కమిన్స్ అక్కడే ఉండిపోయాడు. కమిన్స్ స్వదేశంలోనే ఉన్నాడని, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండడం లేదని ఆ జట్టు కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ తెలిపాడు. కమిన్స్ స్థానంలో స్మిత్ జట్టును నడిపిస్తాడని పేర్కొన్నాడు. రెండో టెస్టులో గాయపడిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ వన్డేలకు అందుబాటులోకి వచ్చాడు. మడమ గాయంతో టెస్టులకు దూరమైన మిచెల్ మార్ష్ కూడా వన్డేలకు అందుబాటులోకి వచ్చినట్టు కోచ్ తెలిపాడు.గాయంతో బాధపడుతున్న మరో ఆటగాడు జోష్ హేజిల్‌వుడ్ మాత్రం వన్డేలకు దూరమయ్యాడు. మరో ఆటగాడు జే రిచర్డ్‌సన్ ఇంకా కోలుకోకపోవడంతో నాథన్ ఎల్లిస్‌కు స్థానం దక్కింది. కాగా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన నాలుగు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-1తో సొంతం చేసుకుంది.ఈనెల 17న ముంబలోని వాంఖడే స్టేడియంలో తొలి వన్డే జరుగనుంది. 19న వైజాగ్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి స్టేడియంలో రెండో వన్డే జరుగుతుంది. 22 చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మూడో వన్డే జరుగనుంది. ఆస్ట్రేలియా జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ఆష్టన్ అగర్, అలెక్స్ కేరీ, నాథన్ ఎల్లిస్, కేమరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, మార్నస్ లబుషేన్, మిచెల్ మార్ష్, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, డేవిడ్ వార్నర్, ఆడం జంపా.

# వన్డే కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా బెస్ట్

## దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్య

ముంబై,మార్చి14(సమ సమాజం): భారత జట్టు భావి కెప్టెన్, రోహిత్ శర్మ వారసుడు ఎవరనే విషయమై కొన్నాళ్లుగా క్రికెట్ అభిమానుల్లో చర్చ నడుస్తోంది. ఈ ప్రశ్నకు దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర సమాధానం చెప్పాడు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు వన్డే కెప్టెన్సీ అప్పగించాలని అతను అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా హార్దిక్‌కు జట్టు మీద పూర్తి నియంత్రణ ఉంది. అతను టీమ్‌ను చక్కగా నడిపించగలడని అన్నారు. అందుకని స్వదేశంలో జరగనున్న వన్డే వరల్డ్ కప్ తర్వాత అతడిని టీమిండియా కెప్టెన్‌గా ప్రకటించాలి. ముంబైలో జరగనున్న మొదటి వన్డేలో భారత్ గెలిస్తే, హార్దిక్‌పై భావి కెప్టెన్‌గా ముద్ర వేయాల'ని గవాస్కర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో మార్చి 17న జరిగే తొలి వన్డేకు రోహిత్ దూరమ య్యాడు. దాంతో, పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. టీ20 కెప్టెన్‌గా పాండ్యా ఇప్పటికే తానేంటో నిరూపించుకున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ వంటి సీనియర్లు లేకుండానే న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలో పాండ్యా టీ20 సిరీస్‌లు గెలిచాడు. అంతేకాదు స్వదేశంలో శ్రీలంక, న్యూజిలాండ్‌పై పొట్టి సిరీస్‌లో జట్టును విజేతగా నిలిపాడు. దాంతో, రోహిత్ వారసుడు దొరికేశాడని మాజీలు పాండ్యాను పొగడ్తల్లో ముంచెత్తారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లోనూ పాండ్యా సారథిగా సక్సెస్ అయ్యాడు. గత సీజన్‌లోఅతని కెప్టెన్సీలో గుజరాత్ టైటన్స్ చాంపియన్‌గా అవతరించింది. ఆరంగేట్రంలోనే గుజరాత్ కప్పు అందుకోవడంలో పాండ్యా కీలక పాత్ర పోషించాడు. పదహారో సీజన్ ఐపీఎల్ మార్చి 32న మొదలు కానుంది. ఆరంభ పోరులో గుజరాత్, చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి.







ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప-2' తెరకెక్కుతోంది. డిసెంబర్లోనే షూటింగ్ మొదలుపెట్టిన సుకుమార్ ఇప్పటికే వైజాగ్ లో ఓ కీలక షెడ్యూల్ ను పూర్తి చేశారు. ఇందులో బన్నీ సహా ప్రధాన తారగాణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ప్రస్తుతం హైదరాబాద్ లో తాజా షెడ్యూల్ రన్నింగ్ లో ఉంది. ఎర్రమంజిల్ కాలనీలో చిత్రీకరణ జరుగుతోంది.అయితే షూటింగ్ అంతా రాత్రిపూట జరుగుతున్నట్లు తెలుస్తోంది. నైట్ ఎఫెక్ట్ కి సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉండటంతో షూటింగ్ నైట్ చేస్తున్నట్లు సమాచారం. బన్నీతో పాటు ప్రధాన తారాగణమంతా షూట్ లో పాల్గొంటున్నారు. రష్మిక మందన్న కూడా ఈ షెడ్యూల్ లో జాయిన్ అయింది. ఇద్దరిపై ఇంట్రెస్టింగ్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగంలో ఇద్దరిపై రొమాంటిక్ సన్నివేశాలకు థియేటర్లో మంచి రెస్పాన్స్ చూసి వాటి స్పాన్ మరింత పెంచినట్లు వినిపిస్తుంది. మొదటి భాగం ÷-లక్లైమాక్స్ పెళ్లి తో ముగింపు పలికారు. అక్కడ నుంచి కంటున్యూటీ పార్ట్ గా ఈ షెడ్యూల్ లో లింక్ చేసినట్లు యూనిట్ వర్గాల సమాచారం. ఈ షెడ్యూల్ పూర్తయిన వెంటనే విదేశాలు వెళ్తారని వినికిడి. బ్యాంకాక్ అడవుల్లో కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇది సుదీర్ఘమైన షెడ్యూల్ అని సమాచారం. దాదాపు నెల రోజులకు పైగా అక్కడే షూటింగ్ ఉంటుందని అంటున్నారు. అలాగే ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా రెండో పార్టుకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేయాలని చిత్ర బృందం భావిస్తోందని మరోవైపు ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

# దసరా ప్రమోషన్లలో చిత్రబృందం



సహజత్వానికి దగ్గరగా ఉండే పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు నేచురల్ స్టార్‌నాని. ఫలితం ఎలా ఉన్నా ఆయన మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటాడు. ప్రస్తుతం నాని ఆశలన్నీ 'దసరా' సినిమాపైనే ఉన్నాయి. శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 30న పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో చిత్రబృందం వరుస ప్రమోషన్‌లతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సినిమా ట్రైలర్ లక్నోలో భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసి ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. తాజాగా నాని ట్రైలర్‌పై చేసిన ట్వీట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. శ్రీకాంత్‌ను ట్రైలర్ ఎలా మిక్స్ చేశారని అడిగా.. దానికి శ్రీకాంత్ బ్లాస్ట్ అవుద్దన్నా ఈ రోజు అని చెప్పినట్లు నాని పోస్ట్ చేశాడు. దాంతో ట్రైలర్‌పై ప్రేక్షకుల్లో ఎక్కడలేని అంచనాలు నమోదయ్యాయి. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. పాటలు కూడా ఇన్‌స్టాంట్‌గా ఎక్కేశాయి. మొదటి సారి నాని ఫుల్ లెంగ్త్ ఊరమాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో నాని అభిమానుల్లోనే కాదు ప్రేక్షకుల్లో కూడా విపరీతమైన ఆసక్తి నెలకొంది.

# ఛత్రపతి హిందీ వర్షన్

## విడుదలకు సన్నాహాలు



పదెనిమిదేళ్ల క్రితం వచ్చిన 'ఛత్రపతి' బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన సంచలనాలు అంతా ఇంతా కాదు. 'వర్షం'తో తిరుగులేని హిట్‌ను అందుకున్న ప్రభాస్‌కు.. ఛత్రపతి ఎక్కడలేని క్రేజ్ తెచ్చిపెట్టింది. ముఖ్యంగా ఈ సినిమాతో ప్రభాస్‌కు మాస్ ఆడియెన్స్ విపరీతమైన ఫాలోయింగ్ వచ్చింది. అలాంటి సినిమాతో బెల్లంకొండ శ్రీనివాస్ హిందీలో డెబ్యూ ఇస్తున్నాడు. మాస్ సినిమాలకు పెట్టిన పేరైన వి.వి. వినాయక్ ఈ రీమేక్‌కు దర్శకత్వం వహిస్తున్నాడు. అప్పుడెప్పుడో రెండేళ్ల క్రితం ప్రకటన వచ్చిన సినిమా ఇంతవరకు విడుదలకు నోచుకోలేదు. ఒకానొక టైమ్‌లో ఈ సినిమా నేరుగా ఓటీటీలోనే రిలీజవుతుందంటూ వార్తలు కూడా వచ్చాయి. కాగా గతకొంత కాలంగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌లు ఎలాంటివి రాకపోవడంతో అసలు ఈ సినిమా ఉందన్న విషయమే ప్రేక్షకులు మెల్లిమెల్లిగా మర్చిపోతున్నారు. ఇలాంటి సమయంలో ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమా రిలీజ్‌కు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. ఛత్రపతి హిందీ రీమేక్‌ను మే5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచే ప్రమోషన్‌లను జరిపే ఆలోచనలో ఉన్నట్లు కూడా తెలుస్తుంది. బెల్లంకొండ సినిమాలు యూట్యూబ్‌లో హిందీ వెర్షన్‌కు మిలియన్‌లలో వ్యూస్ ఉన్నాయి. దాంతో ప్రమోషన్‌లను గ్రాండ్‌గా జరిపితే మంచి ఓపెనింగ్స్ వచ్చే చాన్స్ అయితే ఉంది.

# 17 ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి

## మాళవికా నాయర్ ఆశలన్నీ ఈ మూవీపైనే



ఎనిమిదేళ్ల క్రితం 'ఎవడే సుబ్రహ్మణ్యం' అనే సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మాళవికా నాయర్. తొలిసినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆనంది పాత్రలో ఒదిగిపోయింది. ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీ బిజీగా మారిపోయింది. అయితే మాళవిక వరుస సినిమాలు చేస్తున్నా స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది. నిజానికి గతరెండు మూడు సినిమాల్లో మాళవిక సెకండ్ హీరోయిన్‌గా కూడా నటించింది. ప్రస్తుతం మాళవిక ఆశలన్ని ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి సినిమాపైనే ఉన్నాయి. నాగశౌర్య హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహించాడు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన ప్రతీది ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను చూడబోతున్నాం అనే ఫీలింగ్‌ను కలుగజేశాయి. ప్రస్తుతం చిత్రబృందం ప్రమోషన్‌లను జోరుగా జరుపుతుంది. ప్రమోషన్‌లో భాగంగా మాళవిక పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది. నటిగా తాను ఎవరనేది చూపించే చిత్రం ఇదని మాళవిక తెలిపింది. ఇప్పటివరకు నటిగా ఏం చేయాలో అంతవరకే చేశానని, కానీ ఇది తనకు దగ్గరైన సినిమా అని చెప్పుకొచ్చింది. 18 ఏళ్ల నుంచి 28 ఏళ్ల వరకు ఒక జంట ప్రేమ ప్రయాణం ఈ సినిమాలో చూపిస్తారని, ఒక్కో చాప్టర్ ఒక్కో థీమ్‌తో ప్రేమ, ద్వేషం, హాస్యం ఇలా అన్ని భావోద్వేగాలు ఉంటాయని వెల్లడించింది. ఏడేళ్ల తర్వాత శ్రీనివాస్ అవసరాల ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి సినిమాతో మళ్లీ మెగాఫోన్ పట్టాడు. నాగశౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈసినిమా 17న రిలీజ్ కానుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in